# సింగిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం..

- బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేత

వనపర్తి, నవంబర్ 13 : వనపర్తిని ఇంత అభివృద్ధి చేసిన మంత్రి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాని బీఆర్‌ఎస్‌లో చేరిన పెబ్బేరు మండలం కాంగ్రెస్ నేత కొండారెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని మంత్రి నివాసంలో శనివారం కొండారెడ్డి ఆధ్వర్యంలో 10మంది కాంగ్రెస్ నాయకులు, ఖిల్లా ఘణపురం మండలం ముందరి తండాకు చెందిన రాజనాయక్ ఆధ్వర్యంలో 20మంది కాంగ్రెస్ నాయకులు, పెబ్బేరు మండలం గుమ్మడం కాంగ్రెస్ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు హరికుమార్‌రెడ్డి మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరా రు. ముందుగా వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన పలువురు నాయకులు మాట్లాడుతూ ఎవరి నాయకత్వంలో కూడా నియోజ కవర్గం ఇంత అభివృద్ధి జరగలేదన్నారు. సాగునీరు తెచ్చిన ఘనత నిరంజన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో అత్యధికంగా 64మినీ ఎత్తిపోతల పథకాలను తీసుకురావడం మంత్రి వల్లే సాధ్యమైందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఏడారి ప్రాంతమైన ఖిల్లాఘణపురం మండలానికి సాగునీరు తీసు కొచ్చి గణపసముద్రానికి నింపి ఆలుగు పారించిన భగీరథుడు నిరంజన్‌రెడ్డేనన్నారు. మేము 1952 నుంచి రాజకీయాలు చేస్తున్నాం, చూస్తున్నాం.. ఇంత అభివృద్ధి చేసిన నాథుడే లేడన్నారు. తెలంగాణ వస్తే వనపర్తి జిల్లా అవుతుందని, ఇంత అభివృద్ధి జరుగుతుందని ఊహించలేదన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు

వనపర్తి టౌన్, నవంబర్ 11 : జిల్లాకేంద్రంలోని రాజనగరంలోని రామకృష్ణ ఆలయంలో శనివారం వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సతీ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో గణపతి పూజ, కలశ పూజ, అమ్మవారి చండీహోమం నిర్వహించారు. మంత్రితో పాటు కౌన్సిలర్ నాగ న్న దంపతులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేశ్ గౌడ్, కౌన్సిలర్లు బాషానాయక్, పెబ్బేరు మార్కెట్ కమి టీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, నందిమల్ల అశోక్, మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ ఉన్నారు.



మంత్రి నివాసంలో మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న పలు గ్రామాలకు చెందిన నాయకులు

### మంత్రి నిరంజన్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ 23 కిలోమీటర్ల పరుగు

వనపర్తి టౌన్, నవంబర్ 11 : వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ 23 కిలో మీటర్ల పగురుపందెం నిర్వహించారు. ప్రైవేట్ ఉద్యోగి ప్రకాశ్ శనివారం పెబ్బేరు నుంచి రాజనగరం ఆలయం వరకు రన్నింగ్ చేశాడు. నిరంజన్‌రెడ్డి మళ్లీ గెలవాలి, కేసీఆర్ ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టాలని ఈ రన్నింగ్ చేసినట్లు ప్రకాశ్ తెలిపారు. 2018లో కూడా పెబ్బేరు నుంచి వనపర్తికి రన్నింగ్ చేసినట్లు గుర్తు చేశారు. అనంతరం ప్రకాశ్‌ను మంత్రి స్వాగతించి శాలువాతో ఘనం గా సన్మానించారు. సన్మానించిన వారి లో సింగిరెడ్డి వాసంతి, నియోజకవర్గ సమన్వయకర్త వంగూరు ప్రమోద్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వాకిటీ శ్రీధర్, కౌన్సిలర్లు బాషానాయక్, పెబ్బేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, రఘు తదితరులు ఉన్నారు.



పెబ్బేరు నుంచి రాజనగరం ఆలయం వరకు రన్నింగ్ చేస్తున్న ప్రకాశ్

# నాయకుడివా.. వీధి రౌడీవా..

- నియోజకవర్గం సస్యశ్యామలం చేసిన నాయకుడు నిరంజన్‌రెడ్డి
- బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్

వనపర్తి,నవంబర్ 11 : ఓ నాయకుడిలా కాకుండా వీధి రౌడిగా మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి మెగారెడ్డి నీ పదజాలం మార్చుకోకపోతే రానున్న రోజుల్లో ప్రజలే నీకు బుద్ధి చెబుతారని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని మంత్రి నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ అధ్యక్షుడు పలుస రమేశ్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ నందిమళ్ల రమేశ్‌తో కలిసి మాట్లాడారు. వనపర్తి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్‌ను ఒప్పించి పెద్దఎత్తున నిధులు తెచ్చిన వ్యక్తి మంత్రి నిరంజన్‌రెడ్డి మాత్రమేనన్నారు. అనాటి సంస్థానధీశుల కాలంలో చేపట్టిన చెరువుల నిర్మాణం చేపడితే ఇన్నేండ్లకు ప్రభుత్వం చేపట్టిన కాకతీయ మిషన్ పథకంతో చెరువులను పునరుద్ధరించి, సాగునీరు తీసుకొచ్చిన ఘనత మంత్రి నిరంజన్‌రెడ్డిదేనన్నారు. మీరు చేసింది ఏమీ లేక, మంత్రిపై అసత్య ప్రచారాలు చేయడం పరిపాటిగా మారిందన్నారు. నోటికి ఏది వస్తే అది మాట్లాడితే ప్రజలు విశ్వసించరని, నియోజకవర్గవాసులు విజ్ఞానులనే ఎన్నుకుంటారని, నీలాంటి దగారెడ్లను ఎన్నుకోరన్నారు. ప్రజలకు సేవ చేయడం కాదు..మొదటగా నీతో పని చేసిన సబ్ కాంట్రాక్టర్ల డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఒక్క ఒగ్గు పర్వతాలే కాదు.. ఇంకా చాలా మంది కాంట్రాక్టర్లను మోసం చేసి వాటి నుంచి తప్పించుకొనేందుకు రాజకీయాలకు వస్తున్నావని ప్రజలకు అర్థమైందన్నారు. బీఆర్‌ఎస్ నుంచి వెలిసివేసిన నాయకులకు డబ్బు ఆశచూపి పార్టీలో చేర్చుకుంటున్నావని విమర్శించారు. మంత్రిని ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నావు.. నీకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డి కూడా సోయి లేకుండా మాట్లాడటం ప్రజలు విస్మయానికి గురవుతున్నారన్నారు. ఓ కోతి వచ్చి వనమంతా చెడగొట్టినట్లు అయింది కాంగ్రెస్ పార్టీ పరిస్థితి అని ఎద్దేవా చేశారు. అంతకుముందు మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేశ్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ నందిమళ్ల అశోక్ మాట్లాడుతూ మంత్రి చేసిన అభివృద్ధి ప్రజలందరికీ తెలుసు అని, నువ్వు చెప్పితే కానీ తెలియని వారు లేరన్నారు. నీవు ఏమి అభివృద్ధి చేస్తావో ప్రజలకు వివరించు కానీ నీ ఇష్టానుసారంగా మాట్లాడితే సరిపోదని హెచ్చరించారు. నియోజకవర్గానికి సాగు, తాగునీరును అందించిన అపరభగీరథుడు మంత్రి నిరంజన్‌రెడ్డి అని అన్నారు. ఎన్నికల నియామవళి అతిక్రమించి కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలపై ఎన్నికల అధికారులకు ఇంతకు ముందే ఫిర్యాదులు చేశామని, కానీ అధికారులు ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. మీడియా సమావేశంలో ఆర్టీఏ డైరెక్టర్ ఆవుల రమేశ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవి, నాయకులు సునీల్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్

# పథకాలను గుర్తుచేసి ఓట్లడగాలి

- ఓర్పు, సహనంతో ప్రచారం నిర్వహించాలి
- పుకార్లు నమ్మొద్దు..బీఆర్‌ఎస్ గెలుపు తథ్యం
- మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి

పెబ్బేరు, నవంబర్ 11 : ఎన్నికల ప్రచారంలో ప్రతి కార్యకర్త సహనం, ఓర్పుతో వ్యవహరించాలని.. ప్రభుత్వ పథకాలను ప్రజలకు గుర్తుచేసి ఓట్లడగాలని మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. పెబ్బేరులో శనివారం నిర్వహించిన బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఎక్కువగా పుకార్లు షికారు చేస్తుంటాయని, వాటిని పట్టించుకోకుండా పనిచేసుకపోవాలన్నారు. ప్రతి ఇంటికెళ్లి, ప్రతి ఒక్కరినీ బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాల్సిందిగా కోరాలని, అతి విశ్వాసం వద్దని చెప్పారు. ప్రచారంలో నిర్లక్ష్యం తగదని, ఫలానా కుటుంబం ఓట్లు తమకే వస్తాయన్న ధీమాతో వారిని సంప్రదించకుండా పోతే మనకు నష్టం కలుగుతుందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇప్పటి వరకు అమలు చేసిన పథకాలను విడమరిచి చెప్పాలని, తమకు మరో సారి మద్దతివ్వాలని అభ్యర్థించాలని తెలిపారు. ఎన్నికల మ్యానిఫెస్టోను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన అన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తే విజయం సాధించడం తథ్యమని.. రెండోసారి ఎమ్మెల్యే సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మూడోసారి సీఎంగా కేసీఆర్‌ను మనం చూడబోతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం అ విర్భావ ఫలితాలను ప్రజలు అనుభవిస్తున్నారని, అం దుకే మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వమే రావడం అని వార్యమని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఎన్నికల సమయంలో తాను పెబ్బేరు మండలం నుంచే ప్రచారం ప్రారంభించే ఆనవాయితీని కొనసా గిస్తున్నానని..అందుకే బీచుపల్లి ఆంజనేయస్వామి దర్శనం చేసుకొని ప్రచార శంఖం పూరిస్తున్నానని రావుల చంద్రశేఖర్‌రెడ్డి గుర్తు చేశారు. మండల మైనారిటీ సెల్ నాయకుడు మజీద్ జన్మదినం సందర్భంగా కార్యక్రమంలో రావుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కర్రెస్వామి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వనంరాములు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దిలీప్ రెడ్డి, నాయకులు బుచ్చారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, విశ్వరూపం, మజీద్, రాజశేఖర్‌గౌడ్, మాధవరెడ్డి, బాల్‌రాం, భారతి తదితరులు పాల్గొన్నారు.



పెబ్బేరులో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు

## గులాబీపార్టీకి అండగా నిలవాలి :లక్ష్మారెడ్డి

జడ్చర్లటౌన్, నవంబర్ 11 : బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన ప్రతిఒక్కరూ బీఆర్‌ఎస్ పార్టీ గెలుపు కోసం అండగా నిలవాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాలకు మంచి చేసిండు.. అదే దిశలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని విధాలా బాగుపరిచిండు.. మా మద్దతు బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సారుకే అంటూ జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు శనివారం జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకొన్నారు. అదేవిధంగా నవాబ్‌పేట మండలం ఇప్పటూర్, పోమాల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన వందమంది గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. మొదటగా నవాబ్‌పేట మండల కేంద్రం యాదవ సంఘం నాయకులు, కాంగ్రెస్ యూత్ సభ్యులు 50 మంది బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. అలాగే జడ్చర్ల మండలం కిష్టారం గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ అధ్యక్షుడు కృష్ణయ్యతో పాటు నాయకులు నర్సింహులు, యాదయ్య, దశరథం, చెన్నయ్య, శేఖర్ మరికొందరు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. మండలంలోని కోడుగల్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు హుమాయున్ ఎమ్మెల్యే సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. గొల్లపల్లిలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 30 మంది కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలోని 17వ, 19వ వార్డులకు చెందిన కాంగ్రెస్ మైనార్టీ నాయకులు గులాబీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారందరికీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గులాబీ కండువాలు వేసి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్న బీఆర్‌ఎస్ సర్కారుకు మద్దతుగా నిలవాలని, జడ్చర్ల నియోజకవర్గంలో లక్ష మెజార్టీ సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## క్రీడాకోటలో ఉద్యోగ అవకాశాలు

మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 11 : క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశలు ఉంటాయని మహబూబ్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల పరిశీలకుడు కుందన్‌యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన స్టేడియంలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అండర్-19 బాల, బాలికల బాస్కెట్‌బాల్ టోర్నీ నిర్వహిస్తున్నారు. శనివారం పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. టోర్నీలో ప్రతిభ చాటి రాష్ట్ర, జాతీయస్థాయి, అంతర్జాతీయస్థాయిల్లో రాణించాలని ఆకాక్షించారు. అనంతరం క్రీడా పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో డీవైఎస్‌వో శ్రీనివాస్, అండర్-19 ఎస్‌జీఎఫ్ సెక్రటరీ పాపిరెడ్డి, టోర్నీ పరిశీలకులు గోవర్ధన్‌రెడ్డి, రిటైర్డ్ పీడీ రాంచందర్, కోచ్‌ఖలీల్, ముకుర్రం, జీయావుద్దీన్, రాంచందర్ పాల్గొన్నారు.

## హోరాహోరీగా క్రీడా పోటీలు

జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి అండర్-19 బాస్కెట్ బాల్ టోర్నీలో మహబూబ్‌నగర్ బాల, బాలికల జట్లు శుభారంభం చేశాయి. మొదటి జరిగిన మ్యాచ్‌లో మహబూబ్‌నగర్ బాలుర జట్టు 25-09తో నల్గొండపై బాలికల జట్టు 21-05తో కరీంనగర్‌పై గెలిచాయి. బాలుర విభాగంలో వరంగల్, రంగారెడ్డి, హైదరాబాద్, ఖమ్మం, మెదక్ గెలువగా, బాలికల విభాగంలో నల్గొండ, వరంగల్, రంగారెడ్డి, హైదరాబాద్, ఖమ్మం జట్లు గెలిచాయి.

## మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు సంపూర్ణ మద్దతు

మహబూబ్‌నగర్‌అర్బన్, నవంబర్ 11 : ఆరెకటిక, విశ్వబ్రాహ్మణ సంఘాలు మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు తమ సంపూర్ణ మద్దతు తెలిపాయి. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని న్యూటౌన్ బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కుల సంఘాలు అభివృద్ధి చెందాయని, అన్ని కుల సంఘాలాగే ఆరెకటిక, విశ్వబ్రాహ్మణులకు కూడా హైదరాబాద్ కోకపేట్‌లో ఆత్మగౌరవ భవనాలు నిర్మించారన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మంత్రి శ్రీనివాగౌడ్ ఆధ్వర్యంలో కుల సంఘాలకు కమ్యూనిటీ భవనాలు, కుల వృత్తులకు బీసీ బంధు వంటివి అందించి అదుకున్నారన్నారు. కార్యక్రమంలో ఆరెకటిక సంఘం రాష్ట్ర నాయకుడు రమేశ్, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు శేఖర్, నవీన్, విజయ్, బాల్‌రాం, నాగేశ్ పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి మైనార్టీలకు చేసిందేమీలేదు

మద్దూర్ (కొత్తపల్లి), నవంబర్11: పదేండ్లు కొడంగల్ ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్‌రెడ్డి మైనార్టీలకు చేసిందేమీ లేదని మండలంలోని మైనార్టీలు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని షాగార్డెన్‌లో రేణివట్ల, మద్దూర్‌కు చెందిన మైనార్టీలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్దూర్ మండలంలో మైనార్టీలకు రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కనీసం రూ.5 లక్షల మంజూరు చేసినట్లు నిరూపిస్తే ఆయనకే మద్ధతిస్తామన్నారు. ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి హాయంలో రేణివాట్లలో కబ్రస్థాన్, ఈద్గాకు రూ.20 లక్షలు మంజూరు చేశారన్నారు. అలాగే మైనార్టీల సంక్షేమానికి కొడంగల్ నియోజకవర్గంలో రూ.7 కోట్ల నిధులు మంజూరు చేయించిన ఘనత నరేందర్‌రెడ్డి కే దక్కిందాన్నారు. కార్యక్రమంలో సయ్యాద్ రహ్మత్, చాంద్‌పాషా, హబీబ్, మహిమూద్, ఇబ్రహీం పాల్గొన్నారు.